# Brahma Kadigina Padhamu



బ్రహ్మ కడిగిన పాదము
బ్రహ్మము తానెని పాదము

చెలగి వసుధ కొలిచిన నీ పాదము
బలి తల మోపిన పాదము
తలకగ గగనము తన్నిన పాదము
బలరిపు గాచిన పాదము

కామిని పాపము కడిగిన పాదము - పాము
తలనిడిన పాదము
ప్రేమతొ శ్రీ సతి పిసికెడి పాదము -పామిడి
తురగపు పాదము
పరమ యోగులకు పరి పరి విధముల -
పరమొసగెడి నీ పాదము
తిరువేంకటగిరి తిరమని చూపిన - పరమ
పదము నీ పాదము